# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 27 జూలై 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 370



2లో

**గోల్కొండలో పంద్రాగస్ట్ వేడుకలు**

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యం


2లో

మేడిగడ్డ నుంచి రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఇలా వదిలేస్తున్న ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆక్షేపించారు.

- ‘కన్నెపల్లి’ నుంచి నీటిని ఎత్తిపోయండి
- ఆగస్టు 2 వరకు గడువిస్తాం
- స్పందించకుంటే 50 వేల మంది రైతులతో మోటార్లను ప్రారంభిస్తాం
- ‘చలో మేడిగడ్డ’లో మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరిక


2లో

## కవిత జ్యుడీషియల్ కస్టడీ 31 వరకు పొడిగింపు

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై తప్పుడు ప్రచారం


2లో

కేసీఆర్, రేవంత్ రెడ్డి ఆలోచన విధానం ఒక్కటేనన్నారు. జెండాలు మాత్రమే మారాయని...విధానాలు మారలేదని విమర్శించారు.



## రూ.వేల కోట్లు దోచేసి.. మాపై నిందలా!

- కాళేశ్వరంపై కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- మేడిగడ్డలో నీటిని నిలిపితే భద్రాచలం సహా దిగువ ప్రాంతాలకు ముప్పు
- ఎల్లంపల్లి నుంచి మధ్య మానేరుకు త్వరలో ఎత్తిపోత: మంత్రి ఉత్తమ్

‘కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో రూ.వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే గత అక్టోబరు 21న మేడిగడ్డ కుంగింది. నాడే జాతీయ ఆనకట్టల భద్రతా పర్యవేక్షక సంస్థ(ఎన్డీఎస్ఏ) సిఫార్సుల మేరకు గేట్లు ఎత్తి నీటిని వదిలేశారు.

2లో

## తెలంగాణ యువతకు అండగా ప్రభుత్వం

### ప్రభుత్వ ఖాళీల భర్తీకి త్వరలో చర్యలు

### ఫైర్‌మెన్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో సిఎం రేవంత్

హైదరాబాద్: ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ పూర్తయింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెలనిండా సంతోషిస్తున్నారని అన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ



అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామ న్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు.



## షిర్డీ రైల్లో దొంగల దోపిడీ

### దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు

హైదరాబాద్: షిర్డీ నుంచి కాకినాడ వెళ్తున్న రైలులో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. మూడు బోగీల్లో దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. కాకినాడ వెళ్తున్న ప్రయాణికుల వస్తువులను చోరీ చేశారు. మహారాష్ట్రలోని లాతూరు రోడ్ జంక్షన్‌లో ప్రయాణికులు గుర్తించి ఆందోళనకు దిగారు. మూడు బోగీల్లోనూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రయాణికులే ఉన్నారు. వీరంతా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రయాణికుల నుంచి రూ.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు, డైమండ్ ఉంగరాలు అపహరణకు గురయ్యాయి. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలు ప్రయాణికుల్లా బోగీల్లోకి వచ్చి అర్ధరాత్రి ప్రయాణికులు నిద్రలోకి జారుకున్నాక దోపిడీకి పాల్పడ్డారు.


3లో

**స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు శోచనీయం**

వెనక్కి తీసుకోవాలన్న కోదండరామ్

**వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు**


4లో


వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణ
2
శనివారం 27 జూలై 2024

# హైదరాబాద్‌లో బోనాల పండగ

## రెండ్రోజుల పాటు వైన్ షాపుల మూత



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ఆది, సోమవారాల్లో వైన్స్ షాపులు బంద్ కానున్నాయి. మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎల్లుండి జూలై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు వైన్స్ షాపులన్నీ మూసివేయబడతాయి. సౌత్ ఈస్ట్ జోన్‌లో చాంద్రాయణగుట్ట , బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 6 గంటలనుంచి 24 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయ బడతాయి. సౌత్ జోన్‌లో చార్మినార్, కమాటిపుర, హుస్సేనీ ఆలం, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, చైటినాక, షాలి బండ , మీర్‌చౌక్ ప్రాంతాల్లో జూలై 28 ఉదయం 6 గంటలనుంచి రెండు రోజుల పాటు కల్లు, వైన్ షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లను , క్లబ్బులు , మద్యం విక్రయించే లేదా అందించే ఇతర సంస్థలు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యం

పెద్దపల్లి: మేడిగడ్డ నుంచి రోజుకు 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఇలా వదిలేస్తున్న ప్రభుత్వానిది నేరపూరిత నిర్లక్ష్యమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆక్షేపించారు. కన్నెపల్లిలోని లక్ష్మీ పంప్‌హౌస్‌ను ప్రారంభిస్తే మిడ్‌మానేరుకు నీళ్లు చేరుకుంటాయని, అక్కడి నుంచి కొండపోచమ్మ, మల్లన్నసాగర్ రంగనాయకసాగర్, అన్నపూర్ణ జలాశయాలను నింపొచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు నీటి ఎత్తిపోతలను ప్రారంభించాలని, ఈమేరకు సర్కారుకు ఆగస్టు 2వరకు గడువిస్తున్నామని, స్పందించకుంటే కేసీఆర్ నాయకత్వంలో 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను ప్రారంభిస్తామని హెచ్చరించారు. 'చలో మేడిగడ్డ'లో భాగంగా ఆయన కాళేశ్వరం, అనుబంధ ప్రాజెక్టులను శుక్రవారం పరిశీలించారు. రామగుండం ఎన్టీపీసీ అతిథి గృహంలో గురువారం రాత్రి బస చేసిన కేటీఆర్, భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం ఉదయం అల్పాహారం స్వీకరించాక... వాహనాల్లో గోదావరిఖని-మంచిర్యాల వంతెనపైకి చేరుకున్నారు. ఇందారంలో బోసిపోయిన గోదావరి నదిని పరిశీలించారు. అనంతరం చెన్నూరు మీదుగా కాళేశ్వరం ఆలయానికి చేరుకుని, పూజలు చేశారు. తర్వాత గోదావరి-ప్రాణహిత-సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమ ప్రాంతానికి వెళ్లి, పూజలు చేసి వరద ఉద్ధృతిని పరిశీలించారు. అక్కడి నుంచి కన్నెపల్లిలోని లక్ష్మీ పంప్‌హౌస్‌కు చేరుకుని 17 పంపులను పరిశీలించి, వాటి పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. 'కాళేశ్వరం'పై కాంగ్రెస్‌వన్నీ అబద్ధాలేనని తేలింది...

అంతకుముందు లక్ష్మీ పంప్‌హౌస్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ... "ప్రభుత్వం విలువైన వర్షపు నీటిని వదిలిపెట్టి రైతులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సబబు కాదు. కాళేశ్వరంపై కాంగ్రెస్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని ఈ నీళ్లే సాక్ష్యం చెబుతున్నాయి. బహుళార్థ ప్రయోజనాలున్న కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో రూపొందించారు. సముద్రం నుంచి 90 మీటర్ల ఎత్తులో ఉన్న కాళేశ్వరం నుంచి... 535 మీటర్ల ఎత్తులో ఉన్న హైదరాబాద్‌కు, 618 మీటర్ల ఎత్తులోని కొండపోచమ్మసాగర్‌కు నీటిని తీసుకెళ్లొచ్చు. ప్రస్తుతం గోదావరి ఎగువ, దిగువన నీటి నిల్వలు లేవు. రైతులను అడిగితే సాగునీళ్లు



అందడం లేదని, ప్రజలను అడిగితే మూడు రోజులకోసారి తాగునీళ్లు వస్తున్నాయని చెబుతున్నారు. మేం గతంలో సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్, భువనగిరి వంటి కరవు ప్రాంతాలకు తాగు, సాగునీటిని 'కాళేశ్వరం' ద్వారానే అందించాం. లక్ష్మీ(కన్నెపల్లి) పంప్‌హౌస్‌లో మోటార్లను ప్రారంభించేందుకు వీలుందా... లేదా? అని ఇంజినీర్లను అడిగితే 30 వేల క్యూసెక్కుల నీళ్లుంటే చాలని తెలిపారు. ఇక్కడున్న 17 పంపుల ద్వారా రోజుకు 3టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు అంతా సిద్ధంగా ఉందని, అనుమతులు రావాలని చెబుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందిస్తే 18 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించొచ్చు.కన్నెపల్లి పంపుహౌస్ ఫోర్‌బే వద్ద కేటీఆర్... చిత్రంలో బాల్క సుమన్, అనిల్ జాదవ్, మల్లారెడ్డి, వెంకట రమణారెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కమలాకర్, కౌశిక్‌రెడ్డి, విజయుడు, రాజేశ్వర్‌రెడ్డి, ఎల్.రమణ, శంభీపూర్ రాజు, సంజయ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు

మీ కోరిక నేరవేరింది కదా...

మేడిగడ్డలో ఒక పిల్లర్ కుంగిపోవడాన్ని భూతద్దంలో చూపిస్తూ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే పనికిరాదనే అసత్య ప్రచారాలతో బద్నాం చేశారు. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు గ్రౌటింగ్ చేశారా... లేదా? అని ఇంజినీరింగ్ అధికారులను అడిగితే, ఈ ప్రక్రియ సర్వసాధారణమైందని, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కింద 2020లో చేసినట్లుగానే ఇటీవలే నిర్వహించామని తెలిపారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) అధికారులు కూడా భాజపా, కాంగ్రెస్‌లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇదే ఎన్డీఎస్ఏ ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టులో కాఫర్‌డ్యాం కొట్టుకుపోతే ఐదేళ్ల వరకు స్పందించలేదు. మేడగడ్డలో ఒక పిల్లరు కుంగితే, దాన్ని పరిశీలించకుండానే ప్రాజెక్టులో లోపాలున్నట్లు అప్పటికప్పుడే నివేదికలివ్వడం ముమ్మాటికి కేసీఆర్‌ను గద్దెదించేందుకు వేసిన కుటిల ప్రయత్నమేనని తేలిపోయింది. కేసీఆర్ గద్దెదిగిండు కదా... మీ కోరిక నేరవేరింది కదా... ఇప్పటికైనా రైతులు, ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయరా?" అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు భేషజాలకు పోకుండా రైతుల బాగోగుల కోసం పనిచేయాలని హితవు పలికారు. కాళేశ్వరాన్ని వదిలిపెట్టి తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును

నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పడమేంటని విమర్శించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ... 'కాళేశ్వరం'తోనే సూర్యాపేట, నల్గొండ, కోదాడ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, విజయుడు, ముఠాగోపాల్, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, డా.సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఎల్.రమణ, గోరటి వెంకన్న, శంభీపూర్ రాజు, నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు చందర్, బాల్క సుమన్, గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండలో పంద్రాగస్ట్ వేడుకలు



**హైదరాబాద్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సీఎస్ ఆదేశించారు. డీజీపీ జితేందర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీసు, విద్యుత్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్అండ్‌బీ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎస్ పలు సూచనలు చేశారు.

గోల్కొండ కోటలో స్వాతంత్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లోని సైనిక అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తారని చెప్పారు. అనంతరం గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారని ఆమె తెలిపారు. వేడుకల సందర్భంగా అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, రాజ్‌భవన్, సెక్రటేరియట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు. జాతీయ పతాకం ఎగురవేసే ప్రధాన డయాస్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను సీఎస్ కోరారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అతిథులు అందరూ చూసేందుకు వీలుగా ప్రధాన డయాస్ ఏర్పాట్లు ఉండాలన్నారు. వేడుకలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య పనులలో ఎలాంటి లోపాలు ఉండరాదని పురపాలక శాఖను ఆదేశించారు. అంబులెన్స్, నర్సింగ్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రముఖులకు, అధికారులకు, వేడుకకు హాజరయ్యేవారికి ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలన్న ÷ర్ శాఖను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వెయ్యి మంది కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని కల్చరల్ డిపార్ట్‌మెంట్ అధికారులు సీఎస్‌కు తెలిపారు. సాంప్రదాయ వస్త్రధారణతో కళాకారుల ప్రదర్శనలు వేదికకు వన్నె తెచ్చేలా ఉంటాయని అధికారులు వివరించారు. వచ్చేనెల 13న ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ జరగనుండగా 10వ తేదీ నుంచి రిహార్సల్స్ ఉంటాయని అధికారులు వివరించారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై తప్పుడు ప్రచారం

## బిజెపి ఎంపీ రఘునందన్ రావు

**హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిజెపి ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా కేటాయింపులు జరిగాయన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఆలోచన విధానం ఒక్కటేనన్నారు. జెండాలు మాత్రమే మారాయని...విధానాలు మారలేదని విమర్శించారు. మార్పు అంటే బీఆర్ఎస్ మ్మెల్యేలు కాంగ్రెస్ లోకి రావడమేనన్నారు. తెలంగాణకు కేంద్రం ఎన్ని నిధులు వచ్చాయో లెక్కలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి మోదీ కట్టుబడి ఉందన్నారు ఎంపీ రఘునందన్ రావు. బీజేపీ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గాడిద గుడ్డు వచ్చినోళ్లు కూడా ఢిల్లీలో దీక్ష చేస్తారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. హవాకులు చెవాకులు పేలొద్దన్నారు. బీజేపీ నాయకత్వమే దేశానికి,రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా..బీజేపీని ఆశీర్వదించాలని కోరారు.

# రూ.వేల కోట్లు దోచేసి.. మాపై నిందలా!

హైదరాబాద్: 'కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో రూ.వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే గత అక్టోబరు 21న మేడిగడ్డ కుంగింది. నాడే జాతీయ ఆనకట్టల భద్రతా పర్యవేక్షక సంస్థ(ఎన్డీఎస్ఏ) సిఫార్సుల మేరకు గేట్లు ఎత్తి నీటిని వదిలేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవే సిఫార్సులను అమలు చేస్తున్నాం' అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.కేటీఆర్ మేడిగడ్డ వద్దకు వెళ్లి మా ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో కాళేశ్వరం ఎత్తిపోతల ఘోర తప్పిదమని.. ఏ సీఎం కూడా ఇలా చేసి ఉండరంటూ దుయ్యబట్టారు. కాళేశ్వరంపై న్యాయ కమిషన్ విచారణ చేస్తోందని తప్పుచేసిన వారిపై చర్యలు తప్పవని మంత్రి ఉద్ఘాటించారు. ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరంపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ప్రాజెక్టును తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. త్వరలో ఎల్లంపల్లి నుంచి మధ్యమానేరుకు నీటిని ఎత్తిపోస్తామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు, ఎన్డీఎస్ఏ నివేదికలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.పంపులు ఆన్ చేస్తామని ఎవరిని బెదిరిస్తున్నారు?

"గేట్లు తెరిచి ఉంచాలని ఎన్డీఎస్ఏ లిఖితపూర్వకంగా చెప్పిన తర్వాత కన్నెపల్లి పంపుహౌస్ పంపులు ఆన్ చేసి అన్నారంలోకి ఎత్తిపోయాలంటున్న వారికి ఇంగిత జ్ఞానం ఉందా? 50 వేల మంది రైతులను తీసుకొచ్చి పంపులు ఆన్ చేస్తామని ఎవరిని బెదిరిస్తున్నారు? కేసీఆర్ సీఎంగా, కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగింది. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ముందుగా కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఇప్పుడు మేడిగడ్డలో నీటిని నిల్వ చేస్తే అది కొట్టుకుపోతుంది. దిగువన సమ్మక్క, సీతమ్మ సాగర్ బ్యారేజీలు కొట్టుకుపోవాలని, భద్రాచలంతోపాటు 40 గ్రామాలు మునిగిపోయి ప్రాణ, ఆస్తి నష్టం జరగాలనే రాజకీయ దురుద్దేశం వారికి ఉందేమో. మాకు మాత్రం లేదు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,500 కోట్లతో చేపట్టింది. కేసీఆర్ సీఎం అయ్యాక అంబేద్కర్ పేరు ఇష్టం లేక.. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమిషన్ వస్తుందన్న ఆశతో ఆ ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చి కాళేశ్వరం పేరు పెట్టారు. ప్రాజెక్టు అంచనాలు పెంచి రూ.90 వేల కోట్లు ఖర్చు చేశారు. కాగ్ నివేదిక ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తికి ఇప్పుడు రూ.1.47 లక్షల కోట్లు కావాలి. అన్నీ కలిపి నిర్వహణకు ఏటా రూ.25 వేల కోట్లు కావాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. మే, జూన్ మాసాల్లో మేడిగడ్డను కేటీఆర్ సందర్శించి ఉంటే లోపాలు కనిపించేవని, తప్పులు కప్పిపుచ్చుకునేందుకు గోదావరి వరదను చూపుతున్నారన్నారు. 'కేటీఆర్.. విహార యాత్రలు చేసుకుంటే చేసుకోండి కానీ అవాస్తవాలు ప్రచారం చేయొద్దు' అని సూచించారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రా..చర్చిద్దాం



**అమరావతి:** దమ్ముంటే అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీఎం నారా చంద్రబాబు నాయడు సవాల్ విసిరారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటా మంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళ్లు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు.. వైసీపీ పాలనలో వచ్చిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో చంపినవారు ఎవరు..?.. చచ్చిపోయిన వారు ఎవరు..? నీకు సిగ్గుందా..? రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తావా...? ఆ ముసుగు తీస్తాం..?మీ బాబాయ్‌ని ఎవరు చంపాడో బయటకు తీయాలి. మాకు బాధ్యత ఉంది.. తప్పనిసరిగా బయటకు తీస్తాం. 36 మందిని మేము చంపామని అన్నావ్...? వాళ్ల పేర్లు చెప్పండి. అందులో నిజం ఉంటే నేను చర్యలు తీసుకుంటాం. అప్పుల గురించి అబద్దాలు చెప్పారు. రూ. 2 లక్షల 75 వేల కోట్లు బటన్ నొక్కి వేశామని చెప్పారు. మరి మిగతా డబ్బులు ఎక్కడ..?

రూ. 9 లక్షల 73 వేల కోట్లు అప్పు మీ హయాంలో ఎలా జరిగింది..? మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం ఎలా జరిగింది..? అది అగ్నిప్రమాదమని జగన్ అబద్దాలు చెబుతున్నారు. రికార్డ్‌లను కూడా సరి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్ సమయంలో అన్ని విషయాలు మాట్లాడుకుందాం. ఎవరో చేసిన తప్పుకు మనం ఫలితం అనుభవి స్తున్నాం. ఎమ్మెల్యేలు వచ్చి ఒక రోడ్డు అడిగితే ఇవ్వలేని పరిస్థితి.

# కవిత జ్యుడీషియల్ కస్టడీ 31 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వారు దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వీరి రిమాండ్‌ను ఈ నెల 31 వరకు పొడిగించింది. మరోవైపు సీబీఐ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కావేరీ బవేజా గురువారం రాత్రి రిమాండ్‌ను ఆగస్టు 8 వరకు పొడిగించారు. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారుకవితపై చార్జిషీటులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రధాన సూత్రధారి కవిత అని సీబీఐ పేర్కొంది. మద్యం వ్యాపారులకు అనుకూలంగా మద్యం పాలసీ తయారీ? అందుకు సౌత్ గ్రూప్ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందాయి. రూ. 100 కోట్ల ముడుపులు సేకరించి విజయ్ నాయర్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరడంలో కవిత సూత్రధారి అని సీబీఐ చెబుతోంది. కవిత కోసం బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్ పల్లి, అరుణ్ పి÷-లై, అశోక్ కౌశిక్ పనిచేశారని సీబీఐ చెబుతోంది. మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం కోసం కవితకు మాగుంట రాఘవ, వెనక శరత్‌రెడ్డి డబ్బులు సమకూర్చినట్లు సమాచారం. మద్యం వ్యాపారం పేరుతో వసూలు చేసిన సొమ్మును హవాలా ద్వారా గోవా ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు సీబీఐ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కవితను దర్యాప్తు సంస్థ ఏప్రిల్ 11న అరెస్టు చేసింది. మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం ఏప్రిల్ 15 నుంచి జుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నారు.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. జూలై 1న ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలకు ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టు మరోసారి జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది.

# రాహుల్‌కు కొత్త బంగ్లా కేటాయింపు


**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం కొత్త భవనం కేటాయించింది. సునేహ్రి బాగ్ రోడ్‌లోని బంగ్లా నెంబర్-5ను ఆయనకు హౌస్ కమిటీ ఆఫర్ చేసింది. ఇంతకుముందు బీజేపీ చిత్రదుర్గ ఎంపీ ఎ.నారాయణస్వామి ఈ బంగ్లాలో ఉండేవారు. 2019లో సహాయ మంత్రిగా పనిచేసిన ఆయనకు 2024 ఎన్నికల్లో టిక్కెట్ లభించలేదు. రాహుల్ గాంధీ గత ఏడాది పరువునష్టం కేసులో రెండేళ్లు జైలు శిక్ష పడి లోక్‌సభలో అనర్హత వేటు పడటంతో 12 తుగ్లక్ రోడ్డులోని నివాసాన్ని ఖాళీ చేశారు. అప్పట్నించి తన తల్లి సోనియాగాంధీ ఉంటున్న 10 జన్‌పథ్‌లోనే ఆమెతో ఉంటున్నారు. కాగా, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి, వయనాడ్ నియోజకవర్గాల నుంచి ఎంపీగా గెలుపొందారు. ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో వయనాడ్ నియోజకవర్గానికి రాజీనామా చేశారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఎంపిక కావడంతో క్యాబినెట్ ర్యాంకు హోదా లభించింది. దీంతో సునేహ్రి బాగ్ రోడ్డులోని బంగ్లా నెంబర్-5ని హౌస్ కమిటీ ఆయనకు తాజా ఆఫర్ చేసింది. అయితే రాహుల్ ఇంకా తన నిర్ణయాన్ని చెప్పాల్సి ఉంది. రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ శుక్రవారంనాడు సునేహ్రి బాగ్‌లోని బంగ్లాను చూసేందుకు శుక్రవారం వచ్చారు.

కాగా, రాహుల్‌కు కేబినెట్ హోదా ప్రకారం టైప్-8 బంగ్లా ఆఫర్ చేసామని, ఆయన తన సమ్మతి తెలపగానే ఫార్మల్ నోటిఫికేషన్ జారీ అవుతుందని డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం ఇంతవరకూ తొమ్మిది మంది మంత్రులకు ప్రభుత్వ బంగ్లాలు కేటాయించారు.

# నేడు నీతి ఆయోగ్ సమావేశం

## పధాని మోడీ అద్యక్షతన భేటీ భేటీని బహిష్కరించిన సిఎం రేవంత్

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. అయితే ఈ భేటీని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎపి సిఎం చంద్రబాబు సమావేశం కోసం డిల్లీకి బయలుదేరారు. 'వికసిత్ భారత్‌అ2047' అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ అ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం, గ్రామీణ-పట్టణ జనాభా జీవన ప్రమాణాలను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువ జీడీపీతో భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యాన్ని భారతదేశం నిర్దేశిరచుకుంది. 2047 నాటికి ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొలాబొరేటివ్ అప్రోచ్ ఉండేలా నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం చర్చించి, ఈ విజన్ సాకారానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించనుంది. 2023 డిసెంబర్ 27-29 మధ్య జరిగిన 3వ చీఫ్ సెక్రటరీల జాతీయ సదస్సులో చేసిన సిఫారసులపై కూడా నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించనున్నారు.



వేగుచుక్క
TELUGU DAILY NEWS
3
శనివారం 27 జూలై 2024



# స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు శోచనీయం

## వెనక్కి తీసుకోవాలన్న కోదండరామ్

**హైదరాబాద్:** ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై విమర్శలు కొనసాగుతున్నాయి. తన వ్యాఖ్యలపై ఆమె క్షమాపణలు చెప్పాలన్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. తాజాగా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఆచార్య కోదండరాం మండిపడ్డారు. దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం పేరుతో వారి హక్కులను హరించడం సరైంది కాదన్నారు. దివ్యాంగులు కొన్ని ఉద్యోగాలకు పనికిరారని స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. వాళ్లు సకాలంగుల కంటే ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. చట్టాలను అమలు చేయాల్సిన ఏఐఎస్ అధికారిణి వైకల్యాన్ని కించపర్చడం సమంజసం కాదని అన్నారు. స్మితా సబర్వాల్.. తను చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకోకపోగా.. సమర్థించుకోవడం శోచనీయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోదండరాం అన్నారు.

# చలో హైదరాబాద్" కార్యక్రమానికి తరలిరండి.

## - ఎండిఎం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ. చక్రపాణి.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 26**

తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 31న చేపట్టిన చలో హైదరాబాద్" కార్యక్రమానికి తరలిరావాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యా శాఖ అధికారి రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ, పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకురావటంలో ప్రధాన భూమిక పోషిస్తున్నా



మని అన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ, మధ్యాహ్న భోజనానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. రావలసినటువంటి బకాయి బిల్లులు చెల్లించకుండా కార్మికులతో చెలగాటమాడు తున్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా ఆందోళన చేస్తున్నా నేటికీ కోడిగుడ్లు, 8,9 తరగతుల బిల్లులు చెల్లించలేదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా పదివేల రూపాయల వేతనంపై నేటికీ స్పష్టత ఇవ్వడం లేదని, కార్మికులు వంట చేసేటప్పుడు ప్రమాదం జరిగితే కనీస ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడానికి పూనుకోవట్లేదని అన్నారు. యూనిఫారం, పిఎఫ్, ఇఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 31వ తేదీన తలపెట్టిన జిల్లా నుండి కార్మికులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సోఫియా, సహజహాన్, సంగీత, బాలరాజు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు బిఎల్ఎఫ్ "భూ సదస్సు".

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 26**

ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల పట్టాల సాధన కోసం బిఎల్ఎఫ్ ఆద్వర్యంలో శనివారం భూ సదస్సు నిర్వహించనున్నట్టు బిఎల్ పి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, రాష్ట ప్రధాన కార్యదర్శి సిరిగాద సిద్ది రాములు తెలిపారు. జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో జరిగే భూ సదస్సుకు ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి గా జస్టిస్ చంద్రకూమర్, గౌరవ అతిధిగా బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, వక్త లుగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.

# విద్యరంగానికి బడ్జెట్ లో అరకొర నిధులే..

## ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె. వేణుగోపాల్.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

మాటలేతప్ప చేతలు లేవన్నట్టుగా విద్యారంగం పట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె. వేణుగోపాల్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది పేర్కొన్నారు. రూ" 2,91,159 కోట్లలో 7.31 శాతం నిధులు విద్యారంగానికి దక్కాయని అన్నారు. గత సంవత్సరం 6.56 శాతం కేటాయిస్తే , ఇప్పుడు 21,292 కోట్లు కేటాయించడం , విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు కేటాయించడం చూస్తే విద్య పట్ల ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నదని తేటతెల్లమైందని అన్నారు. విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తామని, ఇంటర్నేషనల్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్నారు, కాని అందుకు తగిన విదంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక పోయారని అన్నారు. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటురంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సి వస్తోందని అన్నారు. అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన విద్య అందని ద్రాక్ష కానున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వాగ్దానం చేసినవిధంగా 15% కేటాయిస్తే కనీసం 44 .6 వేలకోట్ల నిధులు వచ్చేవని, కాని 21,292 కే పరిమితమైందని అన్నారు.



# యూనివర్సిటీలకు తగిన నిధులు కేటాయించాలి.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, జులై 26:**

రాష్ట్రంలో యూనివర్సిటీలకు కేటాయించిన 500 కోట్ల బడ్జెట్ వ్యతిరేకిస్తున్నామని, బడ్జెట్ ను సవరించి తెలంగాణ యూనివర్సిటీకి 200 కోట్లు కేటాయించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ తేయూ రిజిస్టర్ కు శుక్రవారం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ సమస్యలు అనేకం ఉన్నాయని, గర్ల్స్ హాస్టల్, స్టేడియం నిర్మాణం, నూతన ఉపాధి కోర్సులను తీసుకురావాలని అన్నారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ ను సవరించి యూనివర్సిటీకి 200 కోట్ల నిధులను మంజూరు చేయాలని, రెగ్యులర్ వీసీలను నియమించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, ఆకాశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**గర్ల్స్ హాస్టల్, ఇంజనీరింగ్ కాలేజీలు నిర్మించాలి. పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజేశ్వర్ డిమాండ్.**

# పారిశుద్ధ్య కార్మికుల బదిలీలు ఆపాలి.

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 26**

నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో పనిచే స్తున్న కార్మికుల బదిలీల పేరుతో ఆందోళన గురిచేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని ఆపాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారురాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆవరణలో శుక్రవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఓమయ్య మాట్లాడారు. పారిశుధ్య విభాగంలో పనిచేసే ఉద్యోగులు, జవాన్ లను బదిలీ చేస్తామని అనడం మున్సిపల్ చరిత్రలో మొదటిసారి అని అన్నారు. మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పారిశుద్ధ్య విభాగంలో పనిచేయడం వల్ల అనేక చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, ఫిట్స్ లాంటి అనారోగ్య సమస్యలతో సతమతమవుతుంటారని అన్నారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని బదిలీ చేయాలి గాని, నగర పాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులకు బదిలీ చేస్తామనటం సరికాదన్నారు. అనేక సంవత్సరాలుగా సీనియార్టీ ప్రకారం కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని, స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, రెగ్యులర్ గా రావలసినటువంటి సబ్బులు, చెప్పులు, నూనెలు, యూనిఫారాలు ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా, పారిశుద్ధ్య కార్మికుల బదిలీ ఆలోచనను ఉపసంహరించుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. నర్సింగరావు, నాయకులు నరసయ్య, ఒడ్డెమ్మ, చిన్న సాయమ్మ, రజిని, రాజేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# ఏపిపిని ఘనంగా బార్ అసోసియేషన్ సన్మానం.

**వేగుచుక్క న్యూస్: నిజామాబాద్**




ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏపిపి గా నియామితులైన మహమ్మద్ రహీముద్దీన్ ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్, సభ్యులు పి.రాజు, వసంత్, పిల్లి శ్రీకాంత్ , పులి జైపాల్, నారాయణ, బిట్ల రవి, శ్రీనివాస్, శ్రీమన్ పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరం విజయవంతం.

## - జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్.






వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 26: చిన్నారులకు గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య శిబిరం విజయవంతం అయిందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ తెలిపారు.
అపోలో హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో జిజిహెచ్ నాలుగో అంతస్తులోని డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్, రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య




కార్యక్రమంలో భాగంగా 0-18 సంవత్సరాల వయసు గల పిల్లలకు గుండె సంబంధిత వ్యాధుల ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో పిల్లలకు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 156 మంది శిబిరానికి హాజరు కాగా, అందులో 53 మందిని గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్, డిఐఓ డాక్టర్ అశోక్, అపోలో హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ అమూల్ గుప్తా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా "కార్గిల్" విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలు.
















## ఎంతోమంది ప్రాణత్యాగ ఫలమే యుద్ధ విజయం: ఆర్ డిఓ జి.అంబాదాస్ రాజేశ్వర్.

## సైనికుల పరాక్రమం, త్యాగం నిత్యం స్మరణీయం: ఏసీపీ పి.శ్రీనివాస్.

**వేగుచుక్క న్యూస్,బోధన్, జూలై 26:**




ఎంతోమంది ప్రాణత్యాగ ఫలితమే కార్గిల్ యుద్ధ విజయమని బోధన్ ఆర్ డిఓ జి.అంబాదాస్ రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం బోధన్ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా బోధన్ ఆర్ డిఓ మాట్లాడుతూ, 25 సంవత్సరాల క్రితం ఎంతో మంది జవాన్లు ప్రాణాలు త్యాగం చేసి దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారన్నారు. 1999లో పాకిస్తాన్ సైనికులు, ఉగ్రవాదులు భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని చేసిన ప్రయత్నాన్ని ఆపరేషన్ విజయ్‌తో కార్గిల్ నుంచి పాక్ సైనికులను తరిమికొట్టారన్నారు. అప్పటి అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవం జరుపుకున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీరులను స్మరించుకోవాలన్నారు. యువతలో చిన్నతనం నుంచి దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు.

భారతీయ సైనికుల పరాక్రమం ప్రేరణాదాయకం వారి త్యాగం నిత్యం స్మరణీయం అని ఏసీపీ పి.శ్రీనివాస్ అన్నారు. దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ, తమ ప్రాణాలకు తెగించి శత్రువుల కుట్రలను తిప్పికొడుతూ, దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన దేశ సైనికుల పోరాటం అసామాన్యం, అనితర సాధ్యం అన్నారు. దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన అమర జవానులకు ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారులి.

బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలలో ప్రసంగించారు. విధి నిర్వహణలో మృతి చెందిన గంగ ప్రసాద్ చిత్ర పటనికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి తల్లిదండ్రులను సన్మానించారు.

**బహుమతులు ప్రధానం**

కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, దేశభక్తి గేయాల పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

**ఎన్ సిసి క్యాడేట్లతో ర్యాలీ**

కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకలు పురస్కరించుకొని బోధన్ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి ఎస్.కె.రసూల్ బి, సిడిపిఓ జానికి, మాజీ కెప్టెన్ వై.శ్రీనివాస్, ఎన్ సీసీ లెఫ్టినెంట్ లు డాక్టర్ వి.నర్సింహులు, నాగేశ్వరరావు, శైలు, అధ్యాపకులు, ఎన్ సీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను దేశం మరవదు

**లద్దాఖ్:** దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15,800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను
అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందుతోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

# కేంద్ర రాజీరాజకీయాల్లో జగన్, కెసిఆర్

**న్యూఢిల్లీ:**కేంద్రంలో మూడోమారు అధికారం దక్కించుకున్న బిజెపి రాజకీయ దోబూచు లాడుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలతో లోపాయకారి
ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు ఎంపిలు ఉన్నారు. రాజ్యసభలో బిజెపికి బలం లేదు. అందువల్ల వీరిని చేర్చుకుంటారన్న ప్రచారం ఉంది. అలాగే లోక్‌సభలో కూడా బిజెపికి సంపూర్ణ మెజార్టీ లేదు. అందువల్ల రానున్న కాలంలో అక్కడా బలం పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పుడు వైకాపాకు చెందిన ఎంపిలు నలుగురు బిజెపిలోకి వెళతారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇరు పార్టీలకు ఇది అవసరం కనుక అలా జరగవచ్చు. ఈ క్రమంలోనే ఈ రెండు ప్రాంతీయ పార్టీల నేతు కూడా తమకు ఏది మేలో అన్న ఆలోచనలో సాగుతున్నారు. జగన్ ఢిల్లీ ధర్నాతో కాంగ్రెస్‌కు దగ్గర కావాలని చూస్తున్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది. అధికారంలో ఉండగా ఈ రెండు పార్టీలు కలసి నడిచారని అందరికీ తెలుసు. బీఆర్ఎస్, వైసీపీకి వచ్చే ఎంపి సీట్లతో ఢిల్లీలో చక్రం





తిప్పవచ్చని రెండు పార్టీల నేతలు అనుకున్నారు. గతంలో ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఏపీకి ప్రత్యేకహోదా కోసం పోరాడతానని కేసీఆర్ కూడా చెప్పారు. అయితే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు దెబ్బ తగిలింది. ఢిల్లీ రాజకీయ పరిణామాలు వీరి పార్టీలకు ఎప్పుడూ అనుకూలంగా మారలేదు. దీంతో అవకాశం కోసం ఎదురు చూస్తూ వచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసం వైసీపీ నేతలు గట్టిగానే ప్రయత్నించారు. కానీ ప్రయోజనం లేకపోయింది. ఏపీలో వైసీపీ గెలుస్తుందని తమకు సమాచారం ఉందని కెసిఆర్, కెటిఆర్‌లు పదే పదే ప్రచారం చేసినా ..వైసీపీకి కాలం కలసి రాలేదు. దీంతో జాతీయ రాజకీయల్లో వీరికి పాత్రేమీ లేకుండా పోయింది. బీఆర్ఎస్, వైసీపీలకు ఇప్పుడు తమకో అండ ఉండాలని జాతీయ స్థాయిలో ఎవరి రాజకీయాలు వారు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ అని వార్యంగా బీజేపీకి దగ్గరవుతోంది. అంతే అనివార్యంగా కాంగ్రెస్‌కు జగన్ దగ్గరవుతున్నారు. బీజేపీ నుంచి తన పార్టీకి పొంచి ఉన్న పెనుముప్పు నుంచి తప్పించుకునేందుకు, కవితను జైలు నుంచి బయటకు తెచ్చేందుకు బీఆర్ఎస్ కు మరో మార్గం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అందుకే బీజేపీతో విలీన ఫార్ములాపై చర్చించి వచ్చారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే బీజేపీపై విమర్శలు చేయడం లేదని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. బడ్జెట్‌పైనా నోఉ మెదపకపోవడం అంతులో భాగమే అంటున్నా... బీఆర్ఎస్ నేతలు నోరు మెదపడం లేదు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ రాలేదని రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు కానీ బీజేపీని పల్ఎలెత్తు మాట అనడంలేదు.

# వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు

## దేశంలోనే చరిత్ర సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం

## ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పడైనా పెట్టావా కేసిఆర్

## కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడడం లేదో తెలియదా

## కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**నల్గొండ :**భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ
నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷-లలెముల, పాలమూరు- రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు.